W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

16-08-2025



## రద్దయిన రైళ్ల పునరుద్ధరణకు కృషి చేస్తా

కారేపల్లి రైల్వే జంక్షన్ మీదుగా గతంలో నడిచి రద్దు చేయబడిన రైళ్లను పునరుద్ధరించేందుకు రైల్వే అధికారులతో చర్చిస్తానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు.



# భద్రాద్రి అభివృద్ధికి రేవంత్ రెడ్డి పటిష్ట సంకల్పం

**సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం**

- భద్రాచలానికి రూ.34 కోట్లతో కొత్త రూపు
- సంక్షేమం,అభివృద్ధి పంథాలో భద్రాద్రి దూసుకెళ్తుంది
- జిల్లా సర్వతోముఖాభివృద్ధే మా లక్ష్యం
- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి అభివృద్ధి అనేది కేవలం ఒక ప్రాజెక్టుల జాబితా కాదు ఇది ఒక దిశ, ఒక దృఢ సంకల్పం' అనిరాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉత్సాహంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, సీతారామ ప్రాజెక్టు జిల్లాకు సస్యశ్యామల భవిష్యత్తు అందించే ప్రథమ ప్రాధాన్యతా పథకంగా నిలిచిపోతుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యాలయంలో మంత్రి తుమ్మల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరుల త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం కోసం అనేకమంది వీరులు ప్రాణత్యాగం చేసినందువల్లనే మనం ఈరోజు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని గుర్తుచేశారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యం



**రైతు రుణమాఫీతో తెలంగాణలో కొత్త చరిత్ర**

- సీతారామ పథకం ఖమ్మం సాగునీటి విప్లవం
- మున్నేరు తీగల వంతెనతో పర్యాటక ప్రగతి
- మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక బలం
- గృహజ్యోతి పథకం ఉచిత విద్యుత్ హామీ
- 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి

ఖమ్మం జిల్లాను వ్యవసాయం, విద్యుత్, వైద్యం, మౌలిక వసతులు, పర్యాటకం, విద్య రంగాలలో సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు 4,000 కోట్ల రూపాయల పెట్టుబడి కేటాయించామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రైతు సంక్షేమం, పంట మద్దతు చర్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ఏడాది ఆగస్టు 15న ప్రభుత్వం రూ. 20,616 కోట్ల రుణమాఫీ చేసి 25.35 లక్షల మంది రైతులకు ఉపశమనం కల్పించింది.

ఖమ్మం, మహా



## సర్కార్ ధవాఖానలో ఐఏఎస్ భార్య డెలివరీ

సర్కారు ధవాఖానాకు వెళ్లాలంటేనే కొందరు భయపడతారు. అక్కడ వైద్యసేవలు సరిగా అందవనేది కొందరి అభిప్రాయం. అటువంటి వారి అభిప్రాయం తప్పు అంటూ... గవర్నమెంట్ హాస్పిటల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని నిరూపించారు.

## భద్రాద్రిలో పెరుగుతున్న గోదావరి



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి లోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో భద్రాచలం వద్ద గోదావరి నెమ్మదిగా పెరుగుతుంది. గురువారం సాయంత్రం 6 గంటలకు 19.90 అడుగులు ఉన్న గోదావరి, శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 26.5 అడుగులకు పెరిగింది.



## ఉత్తమ సేవలకుగాను అసిస్టెంట్ ఇంజనీర్ ఆకుల మౌనికాకు ప్రశంసాపత్రం

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అందజేత**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన అధికారులను గుర్తించి సత్కరించారు. టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎల్టీ మీటర్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుల మౌనికా, తన కృషి, క్రమశిక్షణ, ప్రజాసేవాభావం ద్వారా జిల్లా విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించినందుకు ప్రశంసాపత్రం అందుకున్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# భద్రాద్రి అభివృద్ధికి రేవంత్ పటిష్ట సంకల్పం

## సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం

- భద్రాచలానికి రూ.34 కోట్లతో కొత్త రూపు
- సంక్షేమం,అభివృద్ధి పంథాలో భద్రాద్రి దూసుకెళ్తుంది
- జిల్లా సర్వతోముఖాభివృద్ధే మా లక్ష్యం
- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం , మహా:** భద్రాద్రి అభివృద్ధి అనేది కేవలం ఒక ప్రాజెక్టుల జాబితా కాదు ఇది ఒక దిశ, ఒక దృఢ సంకల్పం" అనిరాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉత్సాహంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, సీతారామ ప్రాజెక్టు జిల్లాకు సస్యశ్యామల భవిష్యత్తు అందించే ప్రథమ ప్రాధాన్యతా పథకంగా నిలిచిపోతుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యాలయంలో మంత్రి తుమ్మల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరుల త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం కోసం అనేకమంది వీరులు ప్రాణత్యాగం చేసినందువల్లనే మనం ఈరోజు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన పోరాటంలో ప్రాణాలర్పించిన వీరులకు నివాళు లర్పిస్తూ, వారి కలలలోని అభివృద్ధి తెలంగాణలో సాకారం కావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, సహజసంపదలు ప్రత్యేకమైనవని మంత్రి వివరించారు. త్రేతాయుగంలో శ్రీరాముడు సీతమ్మ తల్లితో నడయాడిన పవిత్ర భూమిగా, సిరుల తల్లి సింగరేణి బొగ్గు గనుల పుట్టినిల్లుగా, పాల్వంచ కేటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ పేపర్ కర్మాగారం వంటి కీలక పారిశ్రామిక కేంద్రాలకు నిలయంగా ఈ జిల్లా పేరు గాంచిందన్నారు. గోదావరి, కిన్నెరసాని నదుల పరవళ్ళు, అరుదైన ఖనిజ నిక్షేపాలు, విస్తారమైన అటవీ విస్తీర్ణం, ఎకో టూరిజం ప్రదేశాలు ఈ జిల్లాకు ప్రత్యేక ఆకర్షణలని తెలిపారు. 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో ఉత్సాహాన్ని నింపిన వీరభూమిగా కూడా దీనికి గుర్తింపు ఉందని గుర్తుచేశారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల వివరాలు తెలియజేస్తూ, సీతారామ ప్రాజెక్టు పనులను గత సంవత్సరం ఆగస్టు 15న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించామని, పెండింగ్ పనుల కోసం సవరించిన అంచనాలను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. గోదావరి%–%కృష్ణా నదుల అనుసంధానంలో భాగంగా రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభమైందని చెప్పారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని కొత్తగూడెంలో ఏర్పాటు చేయడం మరో గర్వకారణమని తెలిపారు. భద్రాచలం శ్రీ సీతారాముల ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ. 34 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గోదావరి వరదల నివారణకు కరకట్ట విస్తరణ, రెండో గోదావరి వంతెన ప్రారంభం వంటి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## ఘనంగా79వసాతంత్రదినోత్సవ వేడుకలు



**మధిర మహా:** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ జాతీయ జండా ఆవిష్కరించి ఘనంగా 79వ సాతంత్రదినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, కాంగ్రెస్ పార్టి సీనియల నాయకులు మాజీ జడ్పీటీసీ అధ్యక్షులు సూరం శెట్టి నాగభూషణం, మార్కెట్ కమిట మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవి కుమార్, భాణావత్ వెంకట రమణ నాయాక్, షేక్ షన్ను కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యాంబాబు, పారుపల్లి విజయ్ కుమార్, యూత్ నియోజక వర్గం అధ్యక్షులు తుమటి నవీన్ రెడ్డి మరియు పట్టణ, మండల డివిజన్, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వైరా ఎమ్మెల్యే



**ఖమ్మం, మహా:** వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. మొదట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, అనంతరం మండల కాంగ్రెస్ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశం కోసం పోరాడిన వీరమరణాలు వృథా కాకూడదని పిలుపునిచ్చారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ



**ఖమ్మం, మహా:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కారించుకొని పోలీస్ శాఖఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ డీసీపీ లా &అర్డర్ ప్రసాద్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్, శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్, శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## విద్యుత్ శాఖ 'పొలంబాట'



**అశ్వాపురం,మహా:** అశ్వాపురం మండలం మల్లెల మడుగులో బుధవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 'పొలంబాట' కార్యక్రమం నిర్వహించారు. మణుగూరు ఏడిఈ ఉమా రావు, సబ్ ఇంజనీర్ మనీదీప్, ఫోర్‌మెన్ శ్రీనివాస్, లైన్‌మన్ సాదిక్, శ్రీను, ప్రైవేట్ హెల్పర్స్ నాగరాజు, చందు తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద ఎత్తున హాజరైన ఈ సమావేశంలో, ఏడిఈ ఉమా రావు విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి స్వర్గం నరసయ్య, స్వర్గం వీరరాఘవులు, పడదాం వీరన్న, మంగి వెంకటరమణ, సూడి సుందర్ రెడ్డి, సురకంటి ఎల్లారెడ్డి, గంధసిరి ఉప్పలయ్య, తెడ్డు ఆంజనేయులు తదితర రైతులు హాజరయ్యారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, మహా.:** మమతా మెడికల్ కాలేజీ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ నాయకుడు పువ్వాడ నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. తరువాత మాట్లాడుతూ, మమతా మెడికల్ కాలేజీ, మమతా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గతంలో అందించిన వైద్య సేవలు, సమాజానికి చేసిన కృషిని ప్రశంసించారు. అనేకమంది ప్రతిభావంతులైన వైద్యులను తీర్చిదిద్దడంలో, అత్యాధునిక వైద్య సౌకర్యాలను ప్రజలకు అందించడంలో మమతా సంస్థలు ముందుంటాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల ఆరోగ్య భద్రత కోసం నిరంతరం సేవలందిస్తాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, మహా:** సత్తుపల్లి మండలం కిష్టాపురం గ్రామంలోని నాయకులగూడేం కాలనీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు సాలి శివకృష్ణ అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యం వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు నాయక్‌పోడు సామాజిక వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, దేశం మోడీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. మోడీ ప్రపంచంలోనే గొప్ప నాయకుడని, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ వేడుకలో స్టేట్ కౌన్సిల్ సభ్యుడు జొన్నలగడ్డ నరేష్, ఉపాధ్యక్షుడు షేక్ సుబాని, సీనియర్ నాయకుడు చీకటి వసంతరావు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## అందుకు నిరంతర కృషి జరుగుతోంది

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీ రామసహాయం
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొండబాల, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్వర్ణ కుమారి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ, కాంగ్రెస్ నేతలు మానుకొండ, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు



**ఖమ్మం, మహా:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన అందిస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తదితర నేతలతో కలిసి పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు పాలించిన గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 2లక్షల రుణ మాఫీ, రైతు భరోసా, ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాల సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, విద్యార్థి, యువజనుల వికాసానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటూ.. పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసినప్పటికీ.. అటు నుంచి సహకారం కరువైందని ఎంపీ రఘురాం రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ఈ కార్యక్రమంలో..: మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కాంగ్రెస్ నేతలు కొత్తా సీతారాములు, బెల్లం శ్రీనివాస్, దీపక్ చౌదరి, కొప్పుల చంద్రశేఖర్, మిక్కిలినేని నరేందర్, ప్రతిభా రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలుచోట్ల వేడుకలకు హాజరు: పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో, కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో, నూతన బస్టాండ్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఆశ్వాపురం, మహా:** మరో రెండు రోజులపాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆయన అన్ని గ్రామాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదని, వాగులు-వంకల్లో నీటి ప్రవాహాలు దాటరాదని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్ నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల కేంద్రంలో భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం ప్రారంభించిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కొత్త పార్టీ కార్యాలయం ఆవరణలో 79వ స్వతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ ప్రధాన కార్యదర్శి బాలు నాయక్ రామా నాయక్ లచ్చు నాయక్ ఉద్యమకారుడు తేజవత్ రవి నాయక్ శివా నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల వ్యాప్తంగా ఆగస్టు 15 న 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు స్కూలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. టేకులపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లంకపల్లి వీరభద్రం జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి పోలీస్ సిబ్బంది తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మల్లీశ్వరి జండా వందనం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ గణేష్ గాంధీ ఏపీఓ కాలంగి శ్రీనివాస్ హౌసింగ్ ఏఈ, ఏపీఎం హిమ కరుణాకర్ ఈసీ తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మండల అధ్యక్షులు దేవానాయక్ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



**ఖమ్మం, మహా:** టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని ప్రెస్ క్లబ్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ్ నారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మురారి, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వర్లు, మైస పాపారావు, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, చారి, సీనియర్ జర్నలిస్టు మురళి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## సత్తుపల్లిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**సత్తుపల్లి, ఆగస్టు 15: మహా:** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సత్తుపల్లి నడిబొడ్డున ఏర్పాటుచేసిన 100 అడుగుల త్రివర్ణ పతాకం ప్రధానంగా నిలిచింది.జాతీయ పతాక ఆవిష్కరణ చూడడానికి పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ రిమోట్ కంట్రోల్ సాయంతో 100 అడుగుల జాతీయ జెండాను గాల్లోకి ఎగరవేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో జాతీయ గీతాన్ని ఆలపించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని ఆక్రమించి బ్రిటిష్ పాలకుల పరిపాలన శకం ముగించుకొని స్వదేశంలో సగర్వంగా ఆగస్టు 15న నిర్వహించే వేడుక స్వాతంత్ర దినోత్సవ వేడుక అని,భారతావని బానిస సంఖ్యలు తెంచడానికి వేల మంది యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని ఆ పోరాట ఫలితమే మన ఈ స్వాతంత్రం అని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 15 మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలం కొత్తకొత్తూరు గ్రామంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు, కూలీలతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ద్వారా రైతులకు, కూలీలకు అందుతున్న పథకాల గురించి వివరించారు. అనంతరం కూలీలను, రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... కేంద్ర ప్రభుత్వం మోడీ ఆధ్వర్యంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసేలా పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల పై ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, సంతోష్రెడ్డి, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, అనంతు ఉపేందర్, మన్నె కృష్ణారావు, మల్లేబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, రామకృష్ణ, తంగిళ్ల సతీష్, దివాకర్, నాగసాయి, వెంకటేశ్వర్లు, కంటు లక్ష్మీనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఘనంగా స్వాతంత్ర వేడుకలు

## పలు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసిన అధికారులు

**ముదిగొండ ఆగస్టు 15 మహా:** మండలంలోని వివిధ గ్రామపంచాయతీలతోపాటు,పోలీస్ స్టేషన్, ప్రభుత్వ,ప్రవేట్ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాల, ముదిగొండ, మేడేపల్లి సొసైటీలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈసందర్భంగా ఆయా కార్యాలలో అధికారులు జాతీయ జెండాను ఎగరేశారు. ఈకార్యక్రమంలో తాహశీల్దార్ కె సునీత ఎలిజిబెత్,సిఐ వడ్డేపల్లి మురళి, ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి,ఎంపీఓ వాల్మీకి కిషోర్,ఎంఈఓ దుగ్గిరాల రమణయ్య, సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, సీఈఓ కె వెంకటరత్నం, పశువైద్యాధికారులు పి అశోక్,ఎం రమేష్ బాబు, పిహెచ్సి వైద్యాధికారులు కందిబండ ధర్మేంద్ర,అంకం అరుణాదేవి,ఐకెపి ఏపీఎం డి సత్యనారాయణ,ఈజీఎస్ ఏపీఓ అడపాల రంగనాయకమ్మ విద్యుత్ శాఖ ఏఈలు మేకపోతుల శ్రీనివాసరావు,వి నారాయణ, ఏఓ ఎస్ సరిత,ఏఈఓలు, పలువురు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు. ఫోటోరైట్అప్.సొసైటీ పాలకవర్గం పదవీకాలం ఆరు నెలలు పెంచటాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి. సీఎం,డిప్యూటీ సీఎం,మంత్రి తుమ్మల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన తుపాకుల. నవతెలంగాణ ముదిగొండ.సహకార సంఘాల పదవికాలం, ఆరునెలలు పెంచటాన్ని హర్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చిత్రపటాలకు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి సొసైటీ కార్యాలయంలో శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పాలకవర్గం పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రి తుమ్మలకు తుపాకుల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సొసైటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీఈఓ కె వెంకటరత్నం సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉత్తమ సేవ అవార్డులు అందుకున్న పలువురు అధికారులు

**జూలూరుపాడు, ఆగస్టు 15, (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మండలానికి చెందిన వివిధ శాఖలలో పనిచేస్తున్న అధికారులు ఉత్తమ సేవ ప్రతిభ అవార్డులను శుక్రవారం అందుకున్నారు. వీరికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లు ఉత్తమ సేవ ప్రతిభ అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో స్థానిక పోలీస్ హెడ్ కానిస్టేబుల్ దయానంద్, జూలూరుపాడు ఇంటిలిజెన్స్ అధికారి మురళి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, ఎంపీఓ తులసీరామ్, ఎఫ్ ఆర్ ఓ ప్రసాదరావు, అటవీ శాఖ సిబ్బంది కే విజయలక్ష్మి, బి మోతీలాల్, సి హెచ్ ఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలువురు వారిని అభినందించారు. భవిష్యత్తులో కూడా వృత్తిరీత్యా అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని వారు తెలిపారు.



# ప్రత్యేక ప్రదర్శనతో దేశభక్తిని చాటిన మార్నింగ్ వాకర్స్

**జూలూరుపాడు, ఆగస్టు 15, (మహా):** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మార్నింగ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 450 అడుగుల పొడవైన భారీ త్రివర్ణ పతాక ప్రదర్శనను శుక్రవారం నిర్వహించారు. డీజే దేశభక్తి గీతాలతో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి మొదలైన ప్రదర్శన ప్రధాన రహదారి వెంట దత్త నగర్ సాయిబాబా గుడి నుండి ప్రధాన సెంటర్ వరకు కొనసాగింది. ఈ ప్రదర్శనలో మార్నింగ్ వాకర్స్ తో పాటు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, "భారత్ మాతాకీ జై" "స్వాతంత్ర భారత్ కి జై" "జై జవాన్ జై కిసాన్" అంటూ నినదించి తమ దేశభక్తిని చాటారు. భారత్ మాత వేషధారణలో తిప్పర్తి లోహిత ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది.





# విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేసిన సీఐ

**కూసుమంచి, మహా:** కూసుమంచి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కూసుమంచి సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్ విద్యార్థులకు శుక్రవారం కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ పెన్నులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరు చిన్న వయస్సులోనే కష్టపడి చదవాలని, తద్వారా భవిష్యత్ బావుంటుందన్నారు. కూసుమంచి ఎస్ఐ నాగరాజు, శిక్షణ ఎస్ఐ దివ్యశ్రీ, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

# కూసుమంచి గంగాదేవి చెరువు వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

**కూసుమంచి, మహా:** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్బంగా కూసుమంచి జిపిలోని గంగాదేవు చెరువు(అమృత్ సరోవర్) వద్ద అడిషనల్ శిరీషా శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎ పి ఓ అప్పారావు, ఇ సి కరుణ, టి ఎ హరినాయక్, పంచాయతీ కార్యదర్శి నీరజ, ఫీల్డ్ అసిస్టెంట్ తారాచంద్, ఇతర టి ఎ లు, కంప్యూటర్ ఆపరేటర్లు, కూసుమంచి జి పి సిబ్బంది లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సీనియర్స్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జూలూరుపాడు, ఆగస్టు 15, (మహా):** 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయం పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి వందనాలు సమర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, అందరికీ 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు స్వతంత్ర సమరయోధుల త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కొలిపాక చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చాపలమడుగు నరసింహారావు, ఉపాధ్యక్షుడు తంబర్ల పుల్లారావు, కోశాధికారి షేక్ బుడెన్ పాషా, సంయుక్త కార్యదర్శి నల్లగట్ల దిలీప్ కుమార్, సహాయ కార్యదర్శి ఉసికల రమేష్, గౌరవ అధ్యక్షుడు గుండా సత్యనారాయణ, గౌరవ అన్నవరపు జస్వంత్, సంఘం నాగరాజు, భూరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# నేలపట్ల గ్రామ వాసి కందుల సుధాకర్‌కి డాక్టరేట్

**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన కందుల సుధాకర్ కు సమాజం, సాంఘిక సేవలకు సేవరత్న, గౌరవ డాక్టరేట్ లభించింది. సురవం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైద్రాబాద్ లో "త్రోన్ ఆఫ్ గ్రేస్ .. లాస్ ఏంజెల్ యూఎస్ఏ తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ వారు డాక్టరేట్ ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కందుల సుధాకర్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

జూలూరుపాడు, ఆగస్టు 15, (మహా): 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు, పాఠశాలలు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతా లాపనతో వందనం చేశారు.



## జే.వి.ఆర్ సింగరేణి గనిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి, ఆగస్టు 15:మహా:** సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరితల గని కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ జాతీయ జెండా ఆవిష్కరించి



సింగరేణి అధికారులకు, కార్మికులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యం ఏ పనిలోనూ ప్రతిఫలాన్ని ఇవ్వదని1947 వ సంవత్సరంలో దేశభక్తితో మన పూర్వీకులు చేసిన పోరాట ఫలితమే ఈ స్వాతంత్ర్యమని, నిర్లక్ష్యంతో పోరాటాన్ని పక్కనపెడితే మనం ఎప్పటికీ బానిసల బ్రతికే వాళ్ళం అన్నారు.సత్తుపల్లి సింగరేణి కార్మికులు తమ లక్ష్యని దృష్టిలో పెట్టుకొని అంకిత భావంతో పనిచేసి సంస్థను అభివృద్ధి పరచాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్పత్తి లక్ష్యం సాధించడంలో ప్రతిభ కనబరిచిన కార్మికులను సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు.సింగరేణి ఆస్తుల పరిరక్షణలో అమితమైన ప్రతిభ కనబరిచిన యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ బందెల విజేందర్ ను శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు, కార్మికులు, ప్రైవేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**కారేపల్లి, మహా:** మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాల యాలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల తో పాటు గ్రామపంచాయతీలు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఆటో



యూనియన్లు లలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుకారేపల్లి 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణి మండల తాసిల్దార్ కార్యాలయంలో గురువారం తాసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జెండా ఆవిష్కరణ అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర కోసం ఎంతోమంది త్యాగమూర్తులు తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. అనంతరం కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేశారు కారేపల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బి తిరుపతిరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గోపి మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ జయరాజు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయ్ కుమారి జిల్లా పరిషత్ హై స్కూల్ లో శ్యామ్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సురేష్ వెలుగు కార్యాలయంలో ఏపిఎం పి వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యాలయంలో ఆయా పంచాయతీల కార్యదర్శులు, బ్రిలియంట్ స్కూల్లో కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు.ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

## కారేపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**కారేపల్లి, మహా:** కారేపల్లిలో సొసైటీ కార్యాలయంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, పాలకవర్గం పాలాభిషేకం నిర్వహించారు. రైతుబంధు,



వరి బోనస్ అందిస్తూ రైతుకు కొంత అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చిరకాలం సీఎం గా ఉండాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిరదన్నారు. రైతుకు ఇబ్బంది కల్గగుండా అనేక పధకాలు తీసుకవస్తుందన్నారు. కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్లో ప్రత్యేక సెల్ పాయింట్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సొసైటీ పాలకవర్గం పదవీ కాలంను మరో 6 నెలలు పొండిగించి సీఎం రేవంత్‌రెడ్డి రైతు సేవకు అవకాశం కల్పించారన్నారు. దీనికి పాలకవర్గం కృతజ్ఞతలు తెల్పుతుందన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్‌మనియార్, మేదరి వీరప్రతాఫ్, మల్లెల నాగేశ్వరరావు, అంగోత్ మత్రు, తాజుద్దీన్, తొగరు శ్రీను, నూనావత్ సాయికిరణ్, ఆదెర్ల రామారావు పాల్గొన్నారు.

# వాడవాడలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

### కూసుమంచి మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో, వాడవాడల్లో మూడు రంగుల జాతీయ జెండా రెపరెపలాడింది. మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రతి ఆఫీస్ లు, స్కూళ్ళలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కూసుమంచి రెవెన్యూ కార్యాలయం తహసీల్దార్ రవికుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్రరావు, విద్యాశాఖ ఆఫీస్ లో ఎంఈవో రామాచారి, విద్యుత్ శాఖ ఆఫీస్ లో ఏడీఈ కోక్యానాయక్, డివిజన్ అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడీఏ సతీష్, మండలం అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో రామడుగు వాణి, ఐకేపీ ఆఫీస్ లో ఏపీఎం శ్రీనివాస్ మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎందరో త్యాగాలు చేశారని, వారి త్యాగాలను మనం నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు వస్తున్న నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని, మండల పరిషత్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూసుమంచి ఎంపీవో అప్పారావు, ఎంఈవో రామాచారి, ఈసీ కరుణ, ఉద్యోగులు హాజరైయ్యారు. కూసుమంచి మండలంలోని 41 పంచాయతీ కార్యాలయంలలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రైతు వేదికలో ఏఈవోలు, పశువుల వైద్యశాలలో డాక్టర్లు తిరంగ జెండాను ఆవిష్కరించారు.

## ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ జానిపాషా

**ముదిగొండ ఆగస్టు 15 మహా:** మండల కేంద్రమైన ముదిగొండ తాహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వల్లభి గ్రామానికి చెందిన ఎస్కె జానిపాషా,ఈఏడాది విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించిన గుర్తింపుగా గురువారం ఖమ్మం పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి చేతుల మీదగా జానిపాషా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు.ఈసందర్భంగా జూనియర్ అసిస్టెంట్ ఎస్కె జానిపాషాను తహశీల్దార్ సునీతఎలిజిబెత్,డిటి కె లక్ష్మి, గిరధావర్లుతోపాటు,కార్యాలయ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి




**కూసుమంచి, మహా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, అందుకు అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సభ్యులు, గ్రామశాఖ కార్యదర్శిల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవేళ స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహిస్తే అందుకు సిపిఎం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, గ్రామాలలో స్థానిక సమస్యలపై నిరంతరం ప్రజల తరపున పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మండలంలో బలమైన కమ్యూనిస్టు ఉద్యమాలు నిర్మించాలని, ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం అవుతాయని గుర్తు చేశారు. ప్రస్తుత అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజల తరపున పోరాడే, మాట్లాడే స్థితిలో ఆ పార్టీలు లేవని, ఓట్ల రాజకీయాలు మాత్రమే ఆ పార్టీ నిర్వహిస్తాయని, విమర్శించారు. కానీ కమ్యూనిస్టులు పదవి వచ్చినా ..రాకున్నా ప్రజల పక్షాన నిలబడేది సిపిఎం మాత్రమే అన్నారు. ఎడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బిక్కసాని గంగాధర్,కర్ణబాబు ,గన్య నాయక్, మండల కమిటీ సభ్యులు రాధాకృష్ణ, శేషయ్య ,నరసింహారావు, నాగేశ్వరరావు, సురేష్, బాబు, వీరారెడ్డి, బాసు నాయక్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం అందరి బాధ్యత

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం, మహా:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు మనకు కేవలం పండుగ రోజు మాత్రమే కాదు, దేశం కోసం త్యాగం చేసిన మహానుభావుల త్యాగాన్ని స్మరించుకునే పవిత్ర సందర్భం. 79 ఏళ్ల క్రితం మన దేశం ఆంగ్లేయ శాసనాల బంధనాల నుంచి విముక్తి పొందింది అన్నారు. ఆ స్వేచ్ఛను సాధించడానికి అనేకమంది వీరులు తమ ప్రాణాలను అర్పించారు. సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ , వీర సవార్కర్ వంటి మహనీయులు మనకు స్వతంత్ర్యం అనే వరాన్ని అందించారన్నారు. స్వాతంత్ర్యం పొందిన తర్వాత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ప్రతి పౌరుడి బాధ్యత. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ దేశ సమగ్రత, అభివృద్ధి, జాతీయ భద్రత కోసం కృషి చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో సబ్కా సాథ్ సబ్కా వికాస్ %– సబ్కా విశ్వాస్ సబ్కా ప్రయత్న్ అనే నినాదంతో దేశం ముందుకు సాగుతోందన్నారు. ఈ రోజు మనం దేశ భక్తిని కేవలం మాటల్లోనే కాకుండా, మన పనుల ద్వారా కూడా చాటుకోవాలి. అవినీతి, మతభేదాలు, ప్రాంతీయ విభేదాలు దూరం చేసి, అందరం కలిసి దేశ ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట్యాల విద్యాసాగర్, నున్న రవికుమార్, దొంగల సత్యనారాయణ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, తొడుపునూరి రవీందర్, పమ్మీ అనిత పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులు పనిచేయాలి



**ఖమ్మం,మహా:** ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా మంచి పనితీరుతో ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన అభయ హస్తం గ్యారెంటీ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణి వంటి వివిధ కార్యక్రమాలు అర్హులందరికీ చేరాలని, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలు ఆర్థికంగా ఎదిగే దిశగా దోహదపడుతూ అధికారులు పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన రామాచారి






**కూసుమంచి, మహా:** కూసుమంచి మండల విద్యాశాఖ అధికారిగా బి.వెంకట రామాచారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రామాచారి ప్రస్తుతం నేలపట్ల హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది, హెచ్ఎంలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన్ను కూసుమంచి ఎంఈవో గా నియమిస్తూ తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మదన్ మోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

## మహనీయుల త్యాగ స్ఫూర్తి కాపాడాలి : దయాకర్ రెడ్డి



**కూసుమంచి, మహా:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూసుమంచి, ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాల్లో శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యం మహనీయుల త్యాగ ఫలితమని, ఆ స్ఫూర్తిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పాలనలో ముఖ్యంగా ఇందిరమ్మ రాజ్యంలో పేదల సంక్షేమం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఎన్నో మైలురాళ్లు సాధించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో జెండాను ఆవిష్కరించిన సీఐ సంజీవ్





**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగ ఫలితం దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, అందరు కలిసి ఐక్యంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి సహకరించాలన్నారు. కూసుమంచి ఎస్ఐ నాగరాజు, శిక్షణ ఎస్ఐ దివ్యశ్రీ, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుల్, హెూంగార్డు హాజరైయ్యారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత



జూలూరుపాడు, ఆగస్టు 15, (మహా) ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి క్వింటా బియ్యాన్ని అందజేసి ఆసరాగా నిలిచారు. మండల పరిధి గుండెపుడి గ్రామానికి చెందిన పుచ్చకాయల కల్లూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులు కొండలరావు, రాంబాబు లను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దుద్దుకూరి సుమంత్ వారి స్నేహితులు పరామర్శించి వారికి క్వింటా బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమం లో గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మినేని కృష్ణమూర్తి, సొసైటీ సభ్యులు కళ్యాణపు నరేష్, పొన్నేకంటి వెంకటేశ్వర్లు, తూము కోటయ్య పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి, ఆగస్టు 15 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. అంగన్వాడీ కేంద్రాలలో టీచర్స్ జెండా ను ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయాలలో స్పెషల్ ఆఫీసర్ లు జెండా పండుగలలో పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.. దేశ స్వాతంత్ర సాధన ఘట్టాలను వివరించారు.

## అగ్రికల్చర్ ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్న కూసుమంచి ఏఓ వాణి



**కూసుమంచి, మహా:** ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారిగా కూసుమంచి మండలం అగ్రికల్చర్ అధికారి రామడుగు వాణి ఎంపికైయ్యారు. ఈ మేరకు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీఫ్ చేతుల మీదగా వ్యవసాయ శాఖ నుండి ఉత్తమ అధికారి ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఏఓ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్నానని, ఆ పనికి గుర్తింపు లభించిందన్నారు. జిల్లా కలెక్టర్ కి, డీఏఓ పుల్లయ్య కు, ఎడీఏ సతీష్ కు ధన్యవాదాలు తెలిపారు. మండల ప్రజలు, రైతులు, నాయకులు అభినందనలు తెలిపారు.

## పాలేరు జలాశయాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, పాలేరు జలాశయంను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పాలేరు జలాశయం ఇన్ఫ్లో , అవుట్ ఫ్లో వివరాలను ఇరిగేషన్ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు.వరద తదితర వివరాలతో పాటు వరద వస్తే తీసుకొని చర్యల గురించి ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈ ఈ, డి ఈ,ఏ ఈ లు ఉన్నారు.

## ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ కు ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు



**కారేపల్లి, మహా :** తాను పనిచేసే ప్రాంతాల్లో విధుల నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి పనులను నిరాటంకంగాకొనసాగిస్తూ జిల్లా అధికారుల ప్రశంసలు అందుకుం టున్న ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ కు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది.. సింగరేణి మండల ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ కు ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు మండల వైద్యాధికారి భూక్య సురేష్ ఉత్తమ వైద్యాధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఖమ్మం పట్టణంలోని పరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా వారు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.



# ఖమ్మం ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### విద్యుత్ శాఖ ఖమ్మం సూపరింటెండింగ్ ఇంజనీర్ కు ప్రశంసా పత్రం

**ఖమ్మం, మహా:** ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర వేడుకల్లో అభివృద్ధి రంగంలో విశిష్ట సేవలందించిన పలువురిని డిప్యూటీ సీఎం సత్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఖమ్మం సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి కి ప్రశంసాపత్రం అందజేశారు. జిల్లాలో వారి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, “జిల్లా ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు మరింత కృషి చేయాలి. విద్యుత్ అంతరాయం, లో వోల్టేజ్ సమస్యలను పూర్తిగా నివారించాలి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు సమానమైన సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది” అని తెలిపారు. విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండటం రైతుల పంట సాగుకు, పారిశ్రామిక అభివృద్ధికి, గృహ వినియోగదారుల సౌలభ్యానికి కీలకమని. అందువల్ల, ట్రాన్స్ఫార్మర్లు, లైన్లు, సబ్‌స్టేషన్ల నిర్వహణలో ఏ చిన్న నిర్లక్ష్యం జరగకుండా చూడాలని సూచించారు. జిల్లాలో నూతన విద్యుత్ మౌలిక సదుపాయాల ఏర్పాటు, పాత లైన్ల ఆధునికీకరణ, అత్యవసర మరమ్మతుల కోసం ప్రత్యేక బృందాల నియామకం వంటి కార్యక్రమాలను త్వరితగతిన చేపట్టాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖకు సూచించారు.

## రద్దయిన రైళ్ల పునరుద్ధరణకు కృషి చేస్తా



**కారేపల్లి, మహా:** కారేపల్లి రైల్వే జంక్షన్ మీదుగా గతంలో నడిచి రద్దు చేయబడిన రైళ్లను పునరుద్ధరించేందుకు రైల్వే అధికారులతో చర్చిస్తానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి ఎంపి రఘురాంరెడ్డి శుక్రవారం కారేపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లలో కొన్ని రైళ్లను నేటికీ పునరుద్ధరించలేదని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఎంపీ కి వినతి పత్రం ఇచ్చారు. కరోనా కంటే ముందు డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్డు వరకు కారేపల్లి జంక్షన్ మీదుగా రోజు ఎనిమిది రైళ్లు నడిచేవని, కరోనా సమయంలో ఈ రైళ్లను రద్దు చేసిన రైల్వే శాఖ కరోనా తర్వాత కొన్ని రైళ్లను మాత్రమే పునరుద్ధరించి మిగతా రైళ్లను నేటికీ పునరుద్ధరించలేదని సురేందర్ రెడ్డి ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఈ రైల్వే లైన్ లో నడిచే ప్రతి రైలు కూడా అన్ని స్టేషన్లలో ఆగేవని, కానీ ప్రస్తుతం నడిచే రైళ్ళు కారేపల్లి తప్ప మిగతా స్టేషన్లలో ఆగడం లేదని తద్వారా ఈ ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపి కి వివరించారు.ఈ సమస్యలన్నింటిని రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లి రైళ్ల పునరుద్ధరణ మరియు ఈ రైళ్లన్నిటికి డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్డు మధ్యలో గల అన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఇచ్చే విధంగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ సందర్శించాలని సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి ఎంపీ రఘురాం రెడ్డి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కోరగా స్పందించిన ఎంపీ,ఎమ్మెల్యే కారేపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించి స్టేషన్ లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కారేపల్లి కి చెందిన ప్రముఖ వ్యాపారి, కాంగ్రెస్ నేత సురేందర్ మనియార్ ఇంట్లో తేనీటి విందు కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యే పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.



# ఉత్తమ సేవలకుగాను మౌనికాకు ప్రశంసాపత్రం

కొత్తగూడెం, మహా: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన అధికారులను గుర్తించి సత్కరించారు. టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎల్టీ మీటర్ విభాగంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుల మౌనిక, తన కృషి, క్రమశిక్షణ, ప్రజాసేవాభావం ద్వారా జిల్లా విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించి నందుకు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ ప్రశంసాపత్రాన్ని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, “ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు, విద్యుత్ సదుపాయాలను నిరంతరాయంగా అందించేందుకు ఆకుల మౌనికా చూపించిన అంకితభావం ప్రశంసనీయమైంది” అని అన్నారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ కూడా ఆకుల మౌనికా పనితీరును మెచ్చుకొని, మరిన్ని మహిళా ఇంజనీర్లు ఈ విధంగా ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. వేడుకలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్నేరు వరదను పరిశీలించిన తుమ్మల

## ముందస్తు చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలి



ఖమ్మం, మహా: ఖమ్మం జిల్లాలో మున్నేరు నదిపై వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో, రాష్ట్ర రవాణా మరియు భద్రాద్రి జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా పరిస్థితిని పరిశీలించారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా నీటి ప్రవాహం వస్తుండటంతో మున్నేరు పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అయితే లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ భయాందోళనకు గురికాకుండా, అధికారుల మార్గదర్శకాలను అనుసరించాలని మంత్రి హితవు పలికారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, గత వరదల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన సహాయక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. విపత్తు నిర్వహణ సిబ్బంది, పోలీసు విభాగం, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎటువంటి ప్రాణనష్టం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. “అధికార యంత్రాంగం ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి. రాత్రింబవళ్ళు అందుబాటులో ఉండే కంట్రోల్ రూములు, రక్షణ బృందాలు సిద్ధంగా ఉంచాలి. ఎవరూ స్వయంగా వరద నీటిలోకి ప్రవేశించకూడదు, పిల్లలను జాగ్రత్తగా కాపాడాలి” అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# నేటి స్వాతంత్ర్య సంబురం, వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం



ఖమ్మం, మహా: వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం ఎంతో మంది త్యాగాలతో స్వాతంత్ర్యం సాధించుకున్నామని, ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం జుబ్లీపురాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు కలెక్టర్, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి హోదాలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాగణంలోని గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

# కురిసిన వాన... జాలర్లకు ఉపాధీ!



నేలకొండపల్లి, ఆగస్టు 15 మహా: ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఒక పక్క రైతులు పంట పొలాలు మునిగిపోయాయి..కొందరికి మాత్రం ఉపాధి దొరికింది... మండలం లోని నేలకొండపల్లి, ముజ్జుగూడెం, అనాసాగారం, నాచేపల్లి, చెరువుమాధారం తదితర గ్రామాలలో చెరువులు, వాగులు నిండి కళకళాలాడుతున్నాయి. కొత్త నీరు రాకతో చేపలు దండిగా వచ్చాయి. ఇంకేముంది. వివిధ ప్రాంతాల కు చెందిన వారితో పాటు స్థానిక జాలర్లు వలలతో చేపల వేట సాగించారు. చెరువులు వద్ద సందడి నెలకొంది. జాలర్ల వలలు నిండిపోయాయి. దాదాపు మూడు టన్నుల చేపలను విక్రయించారు. కిలో రూ.100 కు విక్రయించటంతో ప్రజలు ఎగబడి తీసుకెళ్లారు. ఇది ఇలా ఉండగా ఇలాంటి సందర్భాలాలలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. జాలర్లకు అధికారులు కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తెలంగాణ ఉద్యమనేత జడల మృతి



కారేపల్లి, మహా : తెలంగాణ మలి దశ ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు (62) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మలి దశ ఉద్యమంలో అనేక ఉద్యమాలలో కేసీఆర్‌తో కలిసి జడల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కారేపల్లి ప్రాంతంలో టీఆర్ఎస్‌ను బలోపేతం చేయటంతో జడల పాత్ర ఎనలేనిది. ఆయనకు భార్య జడల వసంత, కుమారుడు కళ్యాణ్, కుమార్తె ఉన్నారు. జడల మృతదేహాన్ని శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, డీసీసీబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి , వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ సతీమణి మంజుల, బానోతు సుందర్ లాల్ ,సందర్శించి నివాళ్లు ఆర్పించారు.

# విద్యార్థులకు చేయూతనిస్తున్న జ్యోతి కిరణ్



అశ్వాపురం, మహా: నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అటెండర్ జ్యోతి కిరణ్ మానవత్వంతో ముందుకు వచ్చి దూరప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల రవాణా ఖర్చుల కోసం ప్రతినెల తన జీతం నుండి ?6,000 అందించనున్నట్లు ప్రకటించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ నిర్ణయం వెల్లడించారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామస్థులు, పెద్దలు కలిసి ఈ ఖర్చులు భరించగా, ఈసారి దాతలు ముందుకు రాకపోవడంతో విద్యార్థులు చదువు మానే పరిస్థితి ఏర్పడింది. దీనిని గమనించిన జ్యోతి కిరణ్ విద్యార్థుల భవిష్యత్ కోసం ఈ సహాయం చేయాలని నిర్ణయించారు.

## బిజెపిలో చేరిన ఆదివాసీ నాయకులు



**దమ్మపేట, మహా:** దమ్మపేటలో ఆదివాసి నాయకుడు తంబళ్ల రవి శుక్రవారం బీజేపీలో చేరారు. దమ్మపేటలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించి, చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తంబళ్ల రవికి శాలువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తంబళ్ల రవి గతంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేశారు. పేదల సేవలో ముందుండే వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. ఆయనతో పాటు వివిధ పార్టీలకు చెందిన 20 మంది అనుచరులు కూడా బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికీ గాయాలు



**ఖమ్మం, మహా:** కల్లూరు మున్సిపాలిటీ, ఖాన్ ఖాన్ పేట, ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా, ద్విచక్ర వాహనం ఒక వృద్ధుణ్ణి ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. ఖాన్ ఖాన్ పేట నుండి కల్లూరు వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ సమయంలో మినీ స్టేడియం నుంచి అటుగా నడుచుకుంటూ వెళ్తున్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పిఏ నాగరాజు, సంఘటనను గమనించి 108 కి ఫోన్ చేసి, బాధితులను ఆసుపత్రికి తరలించారు. వాహనం నడిపిన వ్యక్తికి, అలాగే వృద్ధునికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం.

## గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి ఐటీడిఏ కృషి

**మహా భద్రాచలం:** గిరిజన సర్వతోముఖాభివృద్ధికి ఐ టీ డి ఏ కృషి చేస్తుందని భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ అన్నారు. శుక్రవారం ఐ టీ డి ఏ కార్యాలయంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జండా ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. గిరిజన అభివృద్ధి కొరకు విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మౌళిక వసతుల కల్పనకు ఐ టీ డి ఏ పెద్ద పీట వేస్తుందని అన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షిస్తూ, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాదిరూపాయల నిధులు వెచ్చించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఐ టీ డి ఏ ద్వారా 349 ఆశ్రమ పాఠశాలలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ నడపబడుతున్నాయని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 32 గురుకుల పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. 10 వ తరగతిలో 98.34 శాతం విద్యార్థులు ఉత్తీర్ణలు అయ్యారని అన్నారు. గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని, అలాగే గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు కొత్తగా 87 బి టీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. 109 పంచాయతీలలో గ్రామ పంచాయతీ కార్యాలయాలు నిర్మాణం చేపట్టామని అన్నారు. కోయ, కొండ రెడ్డి, లంబాడ, నాయక్ పోడు తదితర గిరిజన సంస్కృతి ప్రతిభించేలా.. వారి అలవాట్లు, వ్యవసాయం, వాడే వస్తువులతో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం గిరిజన విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.







# మేకల తండా బాలికల ఆశ్రమ పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలు

**కారేపల్లి, మహా :** సింగరేణి మండలం మేకల తండా బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు. బాలికలు తమ భవిష్యత్తును నిర్ధారించే క్రమంలో పదవ తరగతి విద్య చాలా కీలకమైంది అన్నారు. ఉన్నత చదువులు చదివేందుకు సమాజంలో స్థానం పొందేందుకు ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా కష్టపడతారు వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. నేడు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్న క్రమంలో పోటీ తత్వం అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు.. విద్యార్థులు ప్రధానంగా పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకుంటూనే తమ విద్యను కొనసాగించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం బాలికలు తమ చదువు కొనసాగించేలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. విద్యతోపాటు క్రీడల్లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. బాలికలు ప్రధానంగా తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాల అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డిప్యూటీ వార్డెన్ బి కనకదుర్గ, సూర్య, భాస్కరరావు,హచ్యా ,బాదావత్ వీరన్న ,ప్రమీల,బాలు ,శ్రీరామ్,బి మోహన్,ఎల్ మోహన్,సక్రం ,భవాని,మానస, నీరజ,గ్రామస్తులు రవి, కుమార్ పాల్గొన్నారు.

# భద్రాద్రిలో పెరుగుతున్న గోదావరి

## తాలిపేరు 3, కిన్నెరసాని ఒక గేటు ఎత్తి దిగువకు నీరు విడుదల

**మహా భద్రాచలం:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి లోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో భద్రాచలం వద్ద గోదావరి నెమ్మదిగా పెరుగుతుంది. గురువారం సాయంత్రం 6 గంటలకు 19.90 అడుగులు ఉన్న గోదావరి, శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 26.5 అడుగులకు పెరిగింది. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్ట్ మూడు గేట్లు ఎత్తి 2355 క్యూసెక్కుల నీటిని దిగువనున్న గోదావరిలోకి విడుదల చేశారు. కిన్నెరసాని ప్రాజెక్ట్ కు 1400 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరింది.దీంతో ఒక గేట్ ఎత్తి 5 వేల క్యూసెక్కుల నీటిని దిగువనున్న కిన్నెరసాని నదిలోకి వదిలారు.




# సర్కార్ ధవాఖానలో ఐఏఎస్ భార్య డెలివరీ

**మహా భద్రాచలం:** సర్కారు ధవాఖానా కు వెళ్లాలంటేనే కొందరు భయపడతారు. అక్కడ వైద్యసేవలు సరిగా అందవనేది కొందరి అభిప్రాయం. అటువంటి వారి అభిప్రాయం తప్పు అంటూ... గవర్నమెంట్ హాస్పిటల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని నిరూపించారు భద్రాచలం ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ ఐఏఎస్. తన భార్య మనీషా రాహుల్ కు పురుడు నొప్పులు రావడంతో గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అడ్మిట్ చేశారు. ఫ్రీ డెలివరీ కోసం ఎదురు చూసిన వైద్యులు, కాన్పు కష్టం కావడంతో ఆగష్టు 15 శుక్రవారం ఉదయం 3.16 నిమిషాలకు ఆపరేషన్ చేయడంతో మనీషా రాహుల్ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.



# జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యం



**ఖమ్మం, మహా.** ఖమ్మం జిల్లాను వ్యవసాయం, విద్యుత్, వైద్యం , మౌలిక వసతులు, పర్యాటకం, విద్య రంగాలలో సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు 4,000 కోట్ల రూపాయల పెట్టుబడి కేటాయించామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రైతు సంక్షేమం, పంట మద్దతు చర్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ఏడాది ఆగస్టు 15న ప్రభుత్వం రూ. 20,616 కోట్ల రుణమాఫీ చేసి 25.35 లక్షల మంది రైతులకు ఉపశమనం కల్పించింది. ''ఇందిరమ్మ రైతు భరోసా'' పథకం కింద ఎకరాకు రూ. 12,000 పెట్టుబడి సాయం అందిస్తూ కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ. 9,000 కోట్లు ఖాతాల్లో జమ చేశారు. సన్న వడ్ల సాగు ప్రోత్సాహానికి క్వింటాలుకు రూ. 500 అదనపు బోనస్ చెల్లించారు. భూ సమస్యల పరిష్కారానికి ''భూ భారతి చట్టం'' కింద 74,959 దరఖాస్తులను నమోదు చేసి, అర్హులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని సంకల్పించారు.ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ. 12,000 పెట్టుబడి సాయం పరిమితులు లేకుండా అందిస్తున్నామని, తొమ్మిది రోజుల్లోనే రూ. 9,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ. 20,616 కోట్ల రుణాలు మాఫీ చేయడం ద్వారా దేశంలోనే కొత్త చరిత్ర సృష్టించామని గర్వంగా పేర్కొన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు చెప్పారు. పాలేరు లింక్ కాలువ, మధిరలో రూ. 630 కోట్ల జవహర్ ఎత్తిపోతల పథకం వంటి ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. విద్యుత్ రంగంలో 38 సబ్‌స్టేషన్ల ఆటోమేషన్, మధిరలో అండర్‌గ్రౌండ్ కేబుల్స్ ఏర్పాటు కోసం రూ. 40 కోట్లు, ఖమ్మం పట్టణ విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 1,241 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు.భూ సమస్యల పరిష్కారానికి 'భూ భారతి చట్టం' కింద 74,959 దరఖాస్తులు స్వీకరించామన్నారు. మహిళా సంఘాల ద్వారా ఇసుక రీచ్‌ల నిర్వహణను అప్పగించడం వల్ల గ్రామీణ మహిళలకు ఆర్థిక సాధికారత కలుగుతోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాలు కల్పించడం వల్ల ఖమ్మం జిల్లాలో మహిళలు రూ. 198 కోట్ల ఆదా చేశారని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. ఇసుక రీచ్‌ల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించడంతో పాటు, ఇందిరా మహిళా శక్తి పథకం కింద 20,000 సంఘ సభ్యులకు 40,000 గేదెలు 80% సబ్సిడీతో మంజూరు చేయనున్నట్లు చెప్పారు. అసంపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి అర్హులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా పర్యాటక అభివృద్ధికి పాలేరు లేక్‌కు రూ. 5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్థూపాల అభివృద్ధికి రూ. 2.50 కోట్లు కేటాయించారు. ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే కోసం రూ. 29 కోట్ల ప్రతిపాదనలు సమర్పించారు. మద్దులపల్లిలో రూ. 19.95 కోట్లతో నూతన వ్యవసాయ మార్కెట్, ఖమ్మంలో రూ. 155 కోట్ల మోడల్ మిర్చి మార్కెట్ నిర్మాణం జరుగుతోంది. రోడ్లు, భవనాల శాఖ ద్వారా మున్నేరు నదిపై రూ. 180 కోట్ల తీగల వంతెన, రూ. 130 కోట్ల మెడికల్ కళాశాల పనులు కొనసాగుతున్నాయి. విపత్తుల నిర్వహణలో 73 పునరావాస కేంద్రాలు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద  అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగు తున్నాయి. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ కు చర్యలు తీసుకున్నాం. ఖమ్మం ఖిలా రోప్ వే మరియు పర్యాటకుల సౌకర్యార్థం 29 కోట్ల మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించాం. పాలేరు లేక్ పార్క్ అభివృద్ధికి, పర్యాటకుల సౌకర్యాల కల్పనకు 16 కోట్ల 75 లక్షల మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించగా, 5 కోట్లు మంజూరు అయ్యాయి. నేలకొండపల్లి బౌద్ధ స్తూపాల అభివృద్ధి, పర్యాటకుల వసతుల కల్పనకు 5 కోట్ల 82 లక్షలకు ప్రతిపాదనలు సమర్పించగా 2 కోట్ల 50 లక్షలు మంజూరు అయ్యాయి. మధిర పెద్ద చెరువు, పర్యాటక వసతుల కల్పనకు 10 కోట్లకు ప్రతిపాదనలు సమర్పించగా, 6 కోట్లు మంజూరు అయ్యాయి. పెనుబల్లి మండలం పులిగుండాల ప్రాజెక్టు, కనకగిరి గుట్టలను ఎకో టూరిజం క్రింద అభివృద్ధికి పనులు చేపట్టాం. విపత్తుల పట్ల జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టింది. ప్రతి రోజు వాతావరణ హెచ్చరికలు మండలాధికారులకు చేరవేస్తున్నాం. నీటిపారుదల శాఖ ద్వారా పలు ప్రాంతాలలో తాత్కాలిక వరద కొలిచే పరికరాలు, ఆటోమేటెడ్ వాటర్ లెవల్ రీడర్లు ఏర్పాటుచేశాం. లోతట్టు ప్రాంతాలు గుర్తించి అప్రమత్తం చేసామన్నారు. ఎటువంటి విపత్తు సంభవించిన ఎదుర్కోవడానికి 73 పునరావాస కేంద్రాలను సిద్దం చేశాం. ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, 300 మంది శిక్షణ పొందిన ఆపద మిత్ర వాలంటీర్లు, 10 పడవలు, లైఫ్ జాకెట్లు, తాళ్ళు తదితర కావాల్సిన సామాగ్రి అందుబాటులో వుంచాం. అన్ని ప్రధాన పట్టణాల్లో ఇసుక సంచులు నిల్వ చేశాం. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరానికి సరిపడా మందులు నిల్వ ఉంచినట్లు చెప్పారు. రోడ్లు, వంతెనలు, చెరువులు, బండ్ ల పర్యవేక్షణ చేస్తున్నాం. అధికారులు తమ ప్రధాన కార్యాలయాల్లో 24 గంటలు అందుబాటులో వుండేలా ఆదేశాలు ఇచ్చాం. 24, జూలై న భారీ వర్షాల సందర్భంగా చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికి చెందిన ఐదుగురు గేదెలు మేపడానికి వెళ్లి, లంకలో చిక్కుకోగా, ఎన్డిఆర్ఎఫ్ బృందం సురక్షితంగా కాపాడడం జరిగింది. భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.  ఇలా ఖమ్మం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్న వివరాల గురించి ఈ సందర్భంగా తెలియజేశారు.  స్వాతంత్ర దినోత్సవ వేడుకుల సందర్భంగా పేరడీ గ్రౌండ్లో పోలీసులు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అంతేకాకుండా ఉత్తమ ఉద్యోగులకు సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, జిల్లా అభివృద్ధికి సంబంధించిన వివిధ రకాల స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దూరిసెట్టి అనుదీప్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నమ్మకమే వ్యాపారాన్ని నిలబెడుతుంది

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతి డైరీఫార్మ్ ను జ్యోతి చికెన్ సెంటర్ నిర్వాహకులు పచ్చిపాల రాములు,గురులక్ష్మి దంపతులు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.నూతన డైరీ ఫార్మ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు పచ్చిపాల వెంకట్,యుగంధర్ లను అభినందించడానికి స్నేహితులు, ఆత్మీయులు పెద్దసంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగదారుల నమ్మకమే వ్యాపారాన్ని నిలబెడుతుందని,వారికి నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు.పశువుల ఆరోగ్యం, సంరక్షణ కోసం కట్టుదిట్టమైన  చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విలేకరులు కొండపల్లి వెంకటేశ్వర్లు,కొత్తూరి శ్రీనివాస్, బాదావత్ రామునాయక్,ధారావత్ కళ్యాణ్, గుగులోతు శివ,తేజావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థినికి సైకిల్ వితరణ చేసిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్

**ముదిగొండ ఆగస్టు15 మహా:** 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సువర్ణాపురం గ్రామం నుండి రోజు నడుచుకుంటూ ముదిగొండ కళాశాలకు వచ్చి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న నిరుపేద విద్యార్థిని,పల్లవికి ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ సైకిల్ ను వితరణగా అందజేశారు.ఈసందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం యొక్క గొప్పతనాన్ని,దేశ స్వతంత్రం కోసం కృషి చేసిన మహనీయులు వారి త్యాగాల గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులు ఉన్నత పౌరులు ఎదిగిన్నాడే,జీవితానికి సార్థకత ఏర్పడుతుందన్నారు.పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.క్రీడా శాఖల నుండి గెలుపొందిన విద్యార్థి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏజీఎంఒ గురవయ్య,స్టూడెంట్ కౌన్సిలర్స్ ఆమోస్,ఉషారాణి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మోదుగు వెంకటేశ్వర్లు,అధ్యాపకులు రమణ,సతీష్ రెడ్డి,అక్రమ్,రామారావు,లక్ష్మణ్ బాబు,సుమతి,దుర్గాదేవి అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

